**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.12-02-2020న బుధవారం ఉదయం గం.11.30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/111- విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.03-07-2014న ప్రజా ప్రతినిధులచే ఏర్పాటు చేయబడిన కౌన్సిల్ ది.02-07-2019తో 5 సంవత్సరముల కాలపరిమితి ముగిసినందున, ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.204 of MA&UD (G) Dept., dt.02-07-2019 నందు నగరపాలక సంస్థ కౌన్సిల్ మరియు స్థాయీ సంఘములకు సంబంధించిన విధులను నిర్వర్తించుటకుగాను కృష్ణా జిల్లా, కలెక్టర్ గారిని విజయవాడ నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా ది.03-07-2019 నుండి 6 నెలలు లేదా కొత్తగా ఎన్నిక కాబడిన మెంబర్స్ ఆఫీసులో చేరేవరకు, ఏది ముందుగా జరిగితే దానికి లోబడి విధులను నిర్వర్తించుటకుగాను ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

ప్రస్తుతము ది.02-01-2020తో పై తెలియజేయబడిన 6 నెలల కాలము పూర్తి అయినందున ది.03-01-2020 నుండి ప్రత్యేక అధికారి పాలనా కాలమును తదుపరి 6 నెలలకు పొడిగించుచూ గవర్నమెంట్ వారు G.O.Ms.No.50 MA&UD (G) Dept., dt.11-01-2020 ద్వారా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు పైన తెలుపబడిన G.O. ను సమాచారము మరియు **రికార్డు చేయు నిమిత్తము** కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.M2-121187/2019)

2/112- మినిస్ట్రీ అఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (MoEF & CC), భారత ప్రభుత్వము వారిచే ప్రారంభింపబడిన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (NCAP) లో భాగముగా గాలి నాణ్యతా ప్రమాణములు సాధించలేని నగరముగా విజయవాడను గుర్తించి, గాలి నాణ్యతా ప్రమాణములు పాటించుట కొరకు గ్రీనింగ్ అండ్ పేవింగ్ ఆక్టివిటీస్ క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు రూ.2.30 కోట్లు మంజూరు చేసినట్లుగా D.O. Lr.No.APPCB-12023/3/2018-SS-CL-APPCB1415, Dt.18-11-2019 of the Member Secretary, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి లేఖ నందు తెలియజేసినారు.

అందుపై, ట్రాఫిక్ రద్దీ వలన దుమ్ము, ధూళి రేగి, గాలి కలుషితమగు ప్రాంతములైన మహానాడు రోడ్డులో కొంత భాగము డ్రైన్ పై కవర్ స్లాబులు, రోడ్ మార్జిన్ అబివృద్ధి, గ్రీనరీ అభివృద్ధి కొరకు ఫెన్సింగ్, డి.ఆర్.యం. – టి.టి.డి. కళ్యాణ మండపము రోడ్డు నందు రోడ్ మార్జిన్ అబివృద్ధి, ఫుట్ పాత్ ఏర్పాటు, జి.యస్.రాజు రోడ్డు నందు పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ పేట జంక్షన్ వరకు ఏలూరు కాలువ వైపు గల రోడ్డు మార్జిన్లు, పేవుడ్ ఫుట్ పాత్, సెంట్రల్ మీడియన్, మరియు గ్రీనరీ అభివృద్ధి కొరకు కాలువ గట్టున ఫెన్సింగ్ మొదలగు ఏర్పాట్లతో ఈ దిగువ తెలిపిన పనులకు ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము అంచనాలు తయారు చేసి కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Providing Shoulder widening with B.T Paving, Drain Cover Slabs and Fencing for Green Belt in Mahanadu Road on North side from Tower Line Road Jn. to Mahendra Square Hotel in Division No.2. | 90.00 |
| 2 | Providing CC Drains; Shoulder improvements with paved Footpath, in DRM Bunglow Road and TTD Kalyana mandapam Road. | 61.92 |
| 3 | Providing Shoulder improvements with paved Footpath , and upgradation of Central Median in GS Raju Road from GGH to HanumanPet Jn. | 78.08 |
| | | **230.00** |

కావున, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు మంజూరు చేసిన నిధులు వినియోగము కొరకు పైన తెలిపిన ప్రతిపాదనలు పరిపాలన ఆమోదము కొరకు మరియు సదరు పనులు త్వరితగతిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా కౌన్సిల్ వారి అనుమతికి లోబడి ముందుగా టెండర్ లు పిలుచుటకు ఆఫీసువారు తీసుకున్న చర్యలు ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.EE PD-III (Parks) 101434/2020)

3/113- విజయవాడ నగరపాలక సంస్థకు 14వ ఫైనాన్స్ కమిషన్ వారి ఉత్తర్వులు నెం.5946/2016/B4-BG09, ది.12-12-2019 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ నందు మురుగునీటి వ్యవస్థ నిర్వహణ కోసం వెహికల్ మౌంటెడ్ జెట్టింగ్, గ్రాబింగ్ మరియు రోడింగ్ మెషీన్లు కొనుగోలు పనిని ప్రతిపాదించారు. సదరు ప్రతిపాదనను అనుమతించుటకు వీలుగా లేనందున అభ్యంతరం తెలుపుచూ అందుపై పునః అంచనాలను వేయవలసినదిగా వారి యొక్క రిమార్క్స్ నందు తెలియజేయడమైనది.

నగరపాలక సంస్థ కమీషనర్ గారి ఆదేశాల మేరకు సదరు రూ.1,35,00,000/-లతో "మురుగునీటి వ్యవస్థ నిర్వహణ కోసం" మూడు వెహికల్ మౌంటెడ్ జెట్టింగ్, గ్రాబింగ్ మరియు రోడింగ్ మెషీన్లు జనరల్ ఫండ్స్ నుండి కొనుగోలు చేయుటకు గాను పునః అంచనాలను తయారు చేయడమైనది.

కావున మురుగునీటి వ్యవస్థ నిర్వహణ కోసం 3 వెహికల్ మౌంటెడ్ జెట్టింగ్, గ్రాబింగ్ మరియు రోడింగ్ మెషీన్ కొనుగోలుకై తయారు చేయబడిన అంచనా మొత్తమును అనగా రూ.135.00 లక్షలు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి వెచ్చించుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు "e" ప్రోక్యుర్ మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V1-103110/2020)

4/114- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వివిధ వార్డులలో శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగాలలో స్కిడ్ స్టీర్ లోడర్ వాహనాలను వినియోగించుట జరుగుచున్నది. ఈ వాహనాలను సైడ్ డ్రైన్లలో గల సిల్ట్ పూడికలను మరియు మట్టి దిబ్బలను లిఫ్ట్ చేసి వాహనాలలోకి లోడ్ చేయుటకు ఉపయోగించడము జరుగుచున్నది.

నగరపాలక సంస్థ పరిశుభ్రతలో భాగముగా పైన తెలియజేసిన వాహనాలు అధిక సంఖ్యలో ఉపయోగించుట వలన అదనముగా 3 వాహనాలను కొనుగోలు చేయవలెనని అధికారులు ఆదేశించినారు. కావున అధికారుల ఆదేశాలమేరకు స్కిడ్ స్టీర్ లోడర్ 3 వాహనాలను కొనుగోలు చేయుటకు గాను రూ.68.26 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

కావున 3 డ్యూయల్ ఆర్మ్ స్కిడ్ స్టీర్ లోడర్ వాహనాలు మరియు 1 యూనిట్ బ్యాక్‌హో అటాచ్‌మెంట్‌తో 3 రకాల ప్రామాణిక బకెట్లతో (300 మి.మీ, 450 మి.మీ, 600 మి.మీ) కొనుగోలుకు తయారు చేయబడిన అంచనా మొత్తము రూ.68.26 లక్షలు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి వెచ్చించుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు "e" ప్రోక్యుర్ మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి1-101702/20)

5/115- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర (24 X 7) వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకు గాను 2019-20వ సంవత్సరమునకు 150 మంది శానిటేషన్ వర్కర్లను 8 నెలల పాటు సప్లై చేయుటకుగాను కౌన్సిల్ వారి తీర్మానం నెం.84, తేది.22-06-2019 ప్రకారం ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా మెసర్స్ శ్రీ సాయి మార్కెటింగ్ వారికి కాంట్రాక్టు ది.01-07-2019 నుండి 29-02-2020 వరకు కేటాయించడమైనది. ఆ టెండరు కాల పరిమితి ది.29-02-2020 నాటికి పూర్తి అగుచున్నది.

పైన తెలిపిన ఏరియాలలో లిట్టర్ ఫ్రీ నిమిత్తము శానిటేషను వర్కర్ల అవసరము ఉన్నందున మరియు ప్రస్తుతము వున్న 150 మంది వర్కర్లకు అదనముగా 50 మంది మగ వర్కర్లను లిట్టర్ ఫ్రీ జోన్ నిర్వహణ నిమిత్తము అన్ని వేళలలో పనిచేయుటకు గాను మొత్తము 200 మంది వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా ది.01.03.2020 నుండి ది.31.08.2020 వరకు అనగా 6 నెలలకు టెండరు పిలుచుటకు తగు అంచనాలను తయారు చేయడమైనది.

ప్రస్తుతం డ్వాక్వా/సి.యం.ఇ.వై. వర్కర్లకు చెల్లించుచున్న విధంగా నెలకు ఒక్కొక్కరికి రూ.12,000/- చొప్పున మరియు ESI @3.25% మరియు EPF 13% చొప్పున ది.01-03-2020 నుండి 31-08-2020 వరకు ఈ దిగువ పట్టికలో చూపబడిన ప్రకారం అంచనాలు రూపొందించడమైనది.

| Sl. No. | Desription of Item | Qty. | | Est. Amount Rs in Lakhs | | 232.80 |
|---|---|---|---|---|---|---|
| | | | | Rate | Per | Amount |
| 1 | Provide male workers with uniform, equipments, back pack (Tray) etc., for 24x7 Sanitation Litter Free Zone with the services like End to end road Sweeping including Footpath under the control of PH Section etc., Complete. | | | | | |
| | 1x200X6 Months =1200 man Months | 1200 | Man Months | 12000.00 | Month | 1,44,00,000 |
| | **Sub Total Amount Rs.** | | | | | **1,44,00,000.00** |
| 2 | Add ESI Employer Share @ 3.25% | | | | | 4,68,000.00 |
| 3 | Add EPF Employer Share @13.00% | | | | | 18,72,000.00 |
| 4 | Provision for Contract Premium @ 5% | | | | | 7,20,000.00 |
| | **TOTAL** | | | | | **1,74,60,000.00** |

కావున, పైన తెలిపిన లిట్టర్ ఫ్రీ జోన్ లలో పారిశుద్ధ్య పనులను ది.01-03-2020 నుండి 31-08-2020 వరకు కొనసాగించుటకు చీఫ్ ఇంజినీరు గారి ద్వారా ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు ఆహ్వానించుటకును అందులకు అగు వ్యయమును రూ.**1,74,60,000/-** లకు పరిపాలన అనుమతి కోరుచూ మరియు ఇందులకు అగు మొత్తము వ్యయమును సాధారణ పద్దు నుండి చెల్లించుటకు గాను అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F2-116750/2018)

6/116- విజయవాడ నగరపాలక సంస్థ వారిచే శాశ్వత ప్రాతిపదికన కొత్తపేట, రామరాజ్యనగర్, రాజీవ్ నగర్ మరియు కృష్ణలంక ప్రాంతములలో నడపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములలో కాంట్రాక్టు పద్ధతిపై 1999 సంవత్సరము నుండి పనిచేయుచున్న ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ అటెండెంట్ మరియు ఆయాలు, మొత్తము 9 మందికి, వారిని విధులలోనికి తీసుకున్న సందర్భములో కేటాయించిన ప్రకారము పారితోషికము చెల్లించుచూ, మారుతున్న ధరలను, జీవన ప్రమాణములను దృష్టిలో వుంచుకొని సమయానుసారము వారి పారితోషికములను పెంచడము జరుగుచున్నది. గతములో స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము నెం.184, తేది.22.06.2017 ప్రకారమును వారి పారితోషికమును పెంచడము జరిగినది. ప్రస్తుతము వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, హెల్త్ మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.27, ది.16.03.2018 ప్రకారము వారి పారితోషికమును పెంచవలసిందిగా కోరియున్నారు. సదరు G.O విజయవాడ నగరపాలక సంస్థకు అన్వయము కానప్పటికినీ,

పెరుగుతున్న ధరలను, వారి జీవన ప్రమాణములను దృష్టిలో వుంచుకొని, వారి పారితోషికమును తగిన విధముగా పెంచుటకు ప్రతిపాదించటమైనది.

| వ.సెం. | హోదా | ప్రస్తుతము పారితోషికము | ప్రతిపాదించబడిన పారితోషికము |
|---|---|---|---|
| 1 | ల్యాబ్ టెక్నీషియన్ | 15,000/- | 25,000/- |
| 2 | స్టాఫ్ నర్స్ | 15,000/- | 25,000/- |
| 3 | ల్యాబ్ అటెండెంట్ | 15,000/- | 20,000/- |
| 4 | ఆయా | 12,000/- | 15,000/- |

ప్రస్తుతము పని చేయుచున్న కాంట్రాక్టు సిబ్బంది వివరములు మరియు వారికి ప్రతిపాదించబడిన పారితోషికము వివరములు ఈ క్రింది విధముగా వున్నవి.

| వ. సెం | పేరు మరియు హోదా | పనిచేయుచ్చున్న మెటర్నిటీ హోము | కాంట్రాక్టు పద్ధతిలో నియమించబడిన తేది | ప్రస్తుతము పారితోషికము రూ. | ప్రతిపాదించబడిన పారితోషికము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | యన్.విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ | రాజీవ్ నగర్ | 22.04.1999 | 15,000/- | 25,000/- |
| 2 | సిహెచ్.జాహ్నవి, ల్యాబ్ టెక్నీషియన్ | కొత్త పేట | 23.02.2007 | 15,000/- | 25,000/- |
| 3 | M.విజయకుమారి స్టాఫ్ నర్స్ | కొత్త పేట | 31.07.1999 | 15,000/- | 25,000/- |
| 4 | బి.రాజమణి, స్టాఫ్ నర్స్ | రాజీవ్ నగర్ | 17.06.2000 | 15,000/- | 25,000/- |
| 5 | పి.వనజాక్షి, స్టాఫ్ నర్స్ | రామరాజ్యనగర్ | 17.06.2000 | 15,000/- | 25,000/- |
| 6 | టి.పి.కళ్యాణి, ల్యాబ్ అటెండెంట్ | రామరాజ్యనగర్ | 06.04.2001 | 15,000/- | 20,000/- |
| 7 | సిహెచ్.నాగమణి, ల్యాబ్ అటెండెంట్ | రాజీవ్ నగర్ | 17.10.2007 | 15,000/- | 20,000/- |
| 8 | డి.యస్.యస్.ఇ.రాణి, ల్యాబ్ అటెండెంట్ | కృష్ణ లంక | 06.04.2001 | 15,000/- | 20,000/- |
| 9 | బి. లక్ష్మి, ఆయా | కృష్ణలంక | 22.04.1999 | 12,000/- | 15,000/- |
| **మొత్తం నెలకు రూపాయలు =** | | | | **1,32,000/-** | **2,00,000/-** |

పైన తెలిపిన విధముగా కాంట్రాక్టు సిబ్బందికి వారి పారితోషికమును పెంచుటకుగాను ప్రస్తుతము చెల్లించుచున్న మొత్తమునకు అదనముగా నెలకు రూ.68,000/- (రూ.2,00,000/- – రూ.1,32,000/-) మరియు సంవత్సరమునకు రూ.8,16,000/-లు (రూ.24,00,000/- – రూ.15,84,000/-) వ్యయము అగును మరియు ఈ మొత్తమును సాధారణ పద్దు నుండి చెల్లించవలసి యున్నది. కావున, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్స్ నకు, ముగ్గురు స్టాఫ్ నర్సులకు, ముగ్గురు ల్యాబ్ అటెండెంట్ లకు మరియు ఒక్క ఆయాకు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పైన ప్రతిపాదించబడిన విధముగా వారి పారితోషికములను ది.01-02-2020వ తేదీ నుండి పెంచుటకును మరియు అందులకు అగు మొత్తము వ్యయము నెలకు రూ.2,00,000/-లు మరియు ఒక సంవత్సరమునకు రూ.24,00,000/-లను సాధారణ పద్దు నుండి చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది. (Rc.F1-108526/2017)

7/117- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి సర్క్యులర్ నెంబర్: 8938/2009-MS, Dt.06-04-2016, ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చదవటమైనది.

దీ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారు తమ సర్క్యులర్ నందు రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలు కార్పోరేషన్ ల యందు వీధి కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు తగు చర్యలు చేపట్టవలసినదిగా సూచించినారు. అందులో భాగముగా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించవలసినదిగా తగు సూచనలను చేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థ యందు ఆగష్టు–2016 నుంచి వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించుచున్నది. ప్రస్తుతము సదరు ఆపరేషన్లు చేయు సంస్థ వారి అగ్రిమెంట్ కాలము పూర్తి అయి ఉన్నందున తిరిగి ది.17-12-2019న ది హిందు దిన పత్రిక నందు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు నిర్వహించడమైనది. సదరు ప్రకటనకు అనుగుణముగా ఈ క్రింది తెలిపిన సంస్థల వారు తమ ప్రపోజల్స్ ను సమర్పించియున్నారు.

| క్రమ సంఖ్య | సంస్థ పేరు | రేటు ప్రతి కుక్కకు రూ. |
|---|---|---|
| 1 | M/s. నవోదయ పెట్ సొసైటీ హైదరాబాద్ | 1150/- |
| 2 | M/s. చారిటబుల్ వెల్ఫేర్ పలిమస్ కైండ్ అండ్ అనిమల్, భోపాల్ | 1350/- |
| 3 | M/s. పెట్ సొసైటీ ఫర్ ఆనిమల్ వెల్ఫేర్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ హైదరాబాద్ | 1250/- |

పై తెలిపిన పట్టిక ప్రకారము M/s. నవోదయ పెట్ సొసైటీ హైదరాబాద్ వారు మిగిలిన వారి కంటే తక్కువగా అనగా కుక్క ఒక్కంటికి రూ.1150/-లు చొప్పున నమోదు చేసియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 6000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించవలసియున్నదని వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ వారు తెలియజేసినారు.

కావున M/s. నవోదయ పెట్ సొసైటీ, హైదరాబాద్ వారు తక్కువ ధర ప్రపోజల్ ఒక్కొక్క కుక్కకు రూ.1150/-లు ఆపరేషన్ మరియు వాక్సినేషన్ కొరకు మరియు అందుకు అగు వ్యయము రూ.69,00,000/-లు 2020-2021 బడ్జెట్ అంచనాల యందు చూపబడిన రూ.75,00,000/-లు ఖర్చు చేయుటకు ఆమోదించవలసినదిగా కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(RC.F4-137859/19)

8/118- దరఖాస్తుదారు శ్రీ పై.లాజర్ మరియు ఇతరులు అజిత్ సింగ్ నగర్ బ్లాక్ నెం.39,40 మొదలైన బ్లాకులలో నివసించుచున్న వారి తరపున సమర్పించిన దరఖాస్తులో అజిత్ సింగ్ నగర్ నిర్మాణం జరిగినప్పటి నుండి పై బ్లాకులలో నివశించుచున్న తమకు 54 వ బ్లాక్ లో

నివాసం వున్న కీ.శే. యంత్రపాటి జాన్ మోజస్ గారు దళితుడుగా పుట్టి కుల మతాలకు అతీతంగా తమ ఏరియాలో అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు, బుడమేరు మునిగినప్పుడు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు స్వచ్ఛంద సంస్థల ద్వారా మరియు ప్రభుత్వ అధికారుల ద్వారా సహాయ కార్యక్రమాలు చేసినట్లు, ఆది ఆంధ్ర హరిజన క్రైస్తవ అసోసియేషన్ స్థాపించి అనేక మందికి ఉపాధి కల్పించినట్లు కావున తమ బ్లాకుల మధ్య గల రోడ్డునకు “యంత్రపాటి జాన్ మోజస్” వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై గౌరవ జిల్లా కలెక్టర్ గారు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి గారు పరిశీలించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై సదరు ఏరియా తనిఖీ చేయటమైనది. అజిత్ సింగ్ నగర్, బ్లాక్ నెం. 54 లోని సదరు రోడ్డునకు ఎటువంటి పేరు గతంలో నామకరణం చేయబడియుండలేదని, సదరు రోడ్డునకు చూపు స్కెచ్ ను రూపొందించి సదరు రోడ్డునకు దరఖాస్తుదారు కోరిన విధంగా “యంత్రపాటి జాన్ మోజస్” వీధిగా నామకరణం చేయవచ్చునని రిమార్కులు సమర్పించియున్నారు.

కావున అజిత్ సింగ్ నగర్ **‘జి’** బ్లాకు నెంబరు 39, 40, 54 మొదలైన బ్లాకుల మధ్య గల రోడ్డునకు “యంత్రపాటి జాన్ మోజస్” వీధిగా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.జి4-101710/2020)

9/119- సూపరింటెండెంట్ ఇంజనీరు, ఆపరేషన్ విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారు, వాంబే కాలని నందు JNNURM హౌసింగ్ కొరకు విద్యుత్తు సరఫరా విస్తృతముగా ఏర్పాటు చేయవలసి వున్నది. ప్రస్తుతము సదరు ఏరియాకు 33/11 KV వాంబే కాలని సబ్ స్టేషన్ నుండి విద్యుత్తు సరఫరా జరుగుచున్నదనియు కాని ఆయా ఎరియాలలోనే ఇప్పటికే ఎక్కువగా విద్యుత్తు వినియోగము జరుగుచున్నందున మరియు కొత్తగా 1980 నివాసములకు విద్యుత్తు సరఫరా కనెక్షన్ల కొరకు దాఖలు పరచియున్నారనియు కాని ప్రస్తుతము ఉన్న సబ్ స్టేషన్ నందు సదరు కొత్తగా నమోదు కాబడిన 1980 నివాసములకు విద్యుత్తు సరఫరా చేయుటకు తగిన లోడు అనగా 3960 KW తో అందించు సామర్ధ్యము లేనందున, కొత్తగా 33/11 KV సబ్ స్టేషన్ స్థాపించు అవసరము ఉన్నదని తెలియజేసినారు.

కావున సదరు ఏరియాలో విద్యుత్తు వినియోగము పెరుగుతున్నందున ప్రస్తుతము మరియు భవిష్యత్తులో విద్యుత్తు వినియోగములో ఇబ్బందులను అధిగమించుటకు గాను క్రొత్తగా ఒక 33/11 KV సబ్ స్టేషన్ ను వాంబే కాలని నందు వి.యం.సి STP ప్లాంటు దగ్గర ఏర్పాటు చేయవలసి వున్నదనియు సూపరింటెండెంట్ ఇంజనీరు, ఆపరేషన్ విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారు తెలియజేయుచూ వాంబే కాలని ఏరియాలో వి.యం.సి STP ప్లాంటు దగ్గర య. 0.50 సెంట్లు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై టౌన్ సర్వేయరు గారు వారి యొక్క రిమార్కులలో, రికార్డుల ప్రకారం సదరు స్థలము రెవెన్యూ వార్డు నెం.15, బ్లాకు నెం.11, ఎన్.టి.ఎస్ నెం.1 అయి మున్సిపల్ ఎక్సెల్ ప్లాంటు స్థలముగా వున్నదని తెలియజేసియున్నారు.

అందుపై సదరు స్థలము మార్కెట్ విలువను పరిశీలించగా చ.గ. రూ.13,000/- గా వున్నది. మరియు మొత్తం విలువ 2420 x 13,000 = రూ.3,14,60,000/- కావున HMC Act 1955 సెక్షన్ 148(3) ప్రకారము ప్రభుత్వ అనుమతితో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి 33/11 KV క్రొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు య.0.50 సెంట్లు స్థలమును వాంబే కాలని నందు వి.యం.సి STP ప్లాంటు దగ్గర కేటాయించు విషయములో గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ12-144810/2017)

10/120- విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగము నందు నెల వారీ Outsourcing పద్ధతిపై ఈ క్రింది తెలుపబడిన 60 పార్కుల నందు 69 మంది Outsourcing సిబ్బందికి శిక్షణ నిచ్చి ఒక సంవత్సర కాలము వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది. Outsourcing చేయు ఏజెన్సీకి ఈ క్రింది నిబంధనలకు లోబడి Male Gardeners ను మాత్రమే సప్లై చెయ్యాలి.

ఈ మూడు సర్కిల్స్ లోను గల 60 పార్కులందు 69 మంది Male gardeners వాచ్ అండ్ వార్డ్ కు మరియు ప్రతి రోజు టైం ప్రకారము ఉదయము, సాయంత్రము పార్కు తెరిచి క్లీనింగ్, వాటరింగ్, వీడింగ్, బ్రష్ కటింగ్, ట్రిమ్మింగ్, లాన్ మూవింగ్ ఎరువులపై మందులపై అవగాహన మొదలైన గార్డెనింగ్ పనులు చేసి రెగ్యులర్ గా పార్కును మెయిన్ టెన్ చెయ్యడానికి అవసరమైయున్నది. దీనికి గాను శిక్షణ పొందిన వర్కర్లను ఏదైనా ల్యాండ్ స్కేపింగ్ మరియు గార్డెనింగ్ సంస్థ నుండి Outsourcing పద్దతిన నియమించుకొనుటకు కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించడమైనది. ఈ సంస్థ గార్డెనింగ్ తెలిసిన వర్కర్స్ ని సప్లయ్ చేస్తున్న అనుభవం కలిగి ఉండాలి, వర్కర్లకు యునిఫారం ఏర్పాటు చేయాలి, గార్డెనింగ్ కు కావలిసిన పనిముట్లు కుడా వర్కర్లకు సరఫరా చేయాలి మరియు వాటి నిర్వహణా బాధ్యత చేపట్టాలి. శిక్షణ కొరకు తగిన రాష్ట్ర ప్రభుత్వ లేక కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా వర్కర్లకు కనీసపు 15 రోజుల కాలము ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పించాలి. వర్కర్లు ఆ సర్టిఫికేట్ పొందియుండాలి. శిక్షణ కొరకు అయ్యే ఖర్చులో ఒక్కొకరికి రూ.1500/-లు చొప్పున విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ భరించగలదు.

పై నిబంధనల మేరకు నెల వారీ Outsourcing పద్ధతిపై ఈ క్రింది తెలుపబడిన 60 పార్కుల నందు అవసరమైన 69 మంది Outsourcing సిబ్బందికి శిక్షణ ఇచ్చుటకు మరియు ఒక సంవత్సర కాలము వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| Name of the Work | | Supply of 69 Outsourcing Staff in 60 Parks for period of 1 year and Training Expenses also. | | | |
| Estimate Amount Rs. | | 1.16 Crore | | | |
| File No. Rc.H1-103794/2020 | | | | | |
| Sl.No | Category | No. of workers | Months | Rate Per Month | Amount |
| 1 | Training to outsourcing Workers | 69 | - | 1500 / one time | 1,03,500.00 |
| 2 | Salaries to the Outsourcing Workers | 69 | 12 | 12000 | 99,36,000.00 |
| Total | | | | | 1,00,39,500.00 |
| Total – II Add Provision for ESI @ 3.25% | | | | | 3,22,920.00 |
| Total – II Add Provision for EPF @ 13.00% | | | | | 12,91,680.00 |
| Total | | | | | 1,16,54,100.00 |

కావున, పైన పేర్కొనబడిన 60 పార్కులకి 69 మంది Outsourcing సిబ్బంది యొక్క శిక్షణ మరియు వేతనాల కొరకు తయారు చేసిన అంచనా వ్యయం రూ.1,16,54,100.00 మంజూరు చేయుటకు కౌన్సిల్ వారికి ఆమోదం కోరుచూ మరియు E-Procurement ద్వారా టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-103794/2020)

11/121- విజయవాడ నగరపాలక సంస్థ 2వ డివిజన్ నందలి టవర్ లైను రోడ్డును ఆయుష్ హాస్పిటల్ జంక్షన్ నుండి APIIC కాలనీ వరకు ఇటీవల కాలములో విస్తరణ మరియు సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడమైనది. ఈ క్రమములో పనులు పూర్తి అయినవి. సదరు రోడ్డు నందు వీధి దీపములు ఏర్పాటు చేయవలసినదిగా స్పందన మరియు డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమము ద్వారా ప్రజలు కోరి యున్నారు. సదరు రోడ్డు నందలి సెంట్రల్ డివైడర్ కు మరియు పై నుండి హై టెన్షన్ విద్యుత్ తీగలకు వ్యత్యాసము మధ్య ఎత్తు 5 మీటర్లు కన్నా తక్కువుగా ఉన్నందున ఎలక్ట్రికల్ పోల్స్ ను డివైడర్ పై ఏర్పాటు చేయుటకు సాధ్యము కానందున రోడ్డుకు ఇరువైపులా వీధి దీపములు ఏర్పాటు చేయవలసియున్నది.

తదనుగుణముగా ఆయుష్ హాస్పిటల్ నుండి APIIC కాలనీ వరకు టవర్ లైను రోడ్డుకు ఇరువైపులా వీధి దీపములు ఏర్పాటు చేయుటకు 2019-2020 SSR రేట్లు మరియు స్థానిక మార్కెట్ రేట్లు ప్రకారము అంచనాలు తయారుచేయగా దాని విలువ రూ.1,05,00,000/- లు వచ్చినది.

కావున నగరపాలక సంస్థ 2వ డివిజన్ టవర్ లైను రోడ్డుకు ఇరువైపులా LED లైట్స్ తో వీధి దీపముల ఏర్పాటు కొరకు రూ.1,05,00,000/-లకు తయారు చేసిన అంచనాలను నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి ఖర్చు చేయు అనుమతితో పరిపాలనా అనుమతి కొరకు కౌన్సిల్ వారికి సమర్పించడమైనది. (ఆర్.సి.ఇ3-103393/2020)

12/122- విజయవాడ నగరము నందు గాంధీ హిల్ లోని ప్లానిటోరియం, గాంధీ స్థూపము, టాయ్ ట్రైన్, లైట్ అండ్ సౌండ్ టెలిస్కోప్ అబ్సర్వేటరీ, గాంధీ మ్యూజియం, అవుట్ డోర్ సైన్సు పార్కు, నక్షత్ర వనం, ఔషధ వనం, సుందరీకరణ మరియు ఇతర సదుపాయములు అభివృద్ధి చేయుట కొరకు గాంధీ హిల్ ను విజయవాడ నగరపాలక సంస్థకు MOU ద్వారా అప్పచెప్పుటకు గాంధీ హిల్ ఫౌండేషన్ కమిటీ ది.30/01/2020 తేదీన డిస్ట్రిక్ట్ కలెక్టర్ గారి క్యాంపు ఆఫీసు నందు తీర్మానించుట జరిగినది.

కావున, గాంధీ హిల్ లో పైన తెలిపిన పనులను చేపట్టుట కొరకు, గాంధీ హిల్ ఫౌండేషన్ మరియు నగరపాలక సంస్థ కలిసి చేసుకొనబోవు M.O.U ద్వారా గాంధీ హిల్ ను నగరపాలక సంస్థ వారు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(Rc.E6-103792/2020)

13/123- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న క్రీస్తురాజపురం మెయిన్ రోడ్డు అత్యంత రద్దీ గల రహదారి. అందువలన రాకపోకలకు ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుచున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారి ఆదేశాల ప్రకారం చీఫ్ ఇంజనీర్ గారు ఆ రోడ్డును పర్యవేక్షించి క్రీస్తురాజపురం ప్రధాన రహదారి అమ్మా కళ్యాణమండపం నుండి విజయనగర కాలనీ జంక్షన్ వరకు కుడి వైపున పాదచారులకు అనుగుణంగా ఫుట్ పాత్ లు నిర్మించవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున, పై తెలిపిన క్రీస్తురాజపురం ప్రధాన రహదారి అమ్మా కళ్యాణమండపం నుండి విజయనగర కాలనీ జంక్షన్ కు కుడివైపున ఫుట్ పాత్ లు నిర్మించుటకు అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ముందుగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| Sl. No. | Div.No. | Name of Work | Estimate Amount Rs.in Lakhs. |
|---|---|---|---|
| 1 | 3 | Providing Foot paths to Christurajapuram main road right side from Amma Kalyanamandapam to Vijayanagar Colony junction. | 162.00 |
| | | Total = | 162.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III/103628/2020)

14/124- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల గాంధీ కొండను అభివృద్ధి నిమిత్తము నగరపాలక సంస్థకు అప్పగించుటకు తీర్మానము చేసియున్నారు. కావున, గాంధీ కొండ పైన గల ప్లానిటోరియం, గాంధీ స్థూపం, బొమ్మ ట్రైను, లైటేన్ సౌండ్, టెలిస్కోప్ అబ్జర్వేటర్,

మ్యూజియం, సైన్సు పార్కు, నక్షత్ర వనము, ఔషధ వనము మొదలగు వాటిని మాస్టర్ ప్లాన్ ప్రకారము అభివృద్ధి పరచుటకు తయారుచేసిన అంచనా రూ.200.00 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-103797/2020)

15/125- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో గల వివిధ డివిజన్ల పర్యటనలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు మరియు గౌరవ దేవాదాయ శాఖామాత్యులు ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున క్రింద తెలిపిన పనులకు అంచనాలను తయారు చేయుట జరిగినది.

| Sl.No. | Name of the Work | Estimate Amount in Rs. |
|---|---|---|
| 1 | Providing CC roads to shadikhana road (Ambekar road) Andamani Brahmaiah street in 26th division. | 76,00,000 |
| 2 | Providing CC road to Gandhi Bomma road NH-9 to Manava Mandiram road in 27th division. | 99,92,000 |
| 3 | Providing BT road to Nehru road from Ganapathi rao road jn. to Low bridge vja west booking in 40th division. | 1,27,00,000 |

కావున, పైన తెలిపిన పనులకు అంచనాలను తయారు చేయుట జరిగినది. అందులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ వారి జనరల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన ప్రతిపాదనలను కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మరియు వి.యం.సి స్పెషల్ ఆఫీసర్ ది.04-01-2020న ఆమోదము ఇచ్చియున్నారు.

కావున కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మరియు స్పెషల్ ఆఫీసర్, వి.యం.సి ది.04-01-2020న ఇచ్చిన ముందస్తు అనుమతులను ధృవీకరించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-143198/2019)

16/126- Vijayawada Municipal Corporation proposes to take up renovation and upgradation of Swimming pool in K.L Rao park in Circle- I area in order to improve to Higher Standards and to encourage the public to utilize all the facilities which improve the health.

Accordingly, line estimates & concept are prepared in consultation with relevant experts. The estimates worked out to 90.00 lakhs with the following components:

**Entry and Kids Swimming pool:**

- Entrance plaza with CC paver blocks, Security/ticket room
- Entry compound wall
- Kids swimming pool
- Anti skid hard pavement

- Landscaping and parking

**Main Swimming pool:**

- Entrance lobby and waiting area
- Face lifting swimming pool
- Office room, balancing tank room, Electrical and pump room
- Male and female changing room
- Storage, seating and corridor
- Steel truss roof structure etc
- External electrification, plumbing and sanitation

Hence, the above subject is placed before council for sanction of **Rs.90.00 lakhs** and to meet the above funds from VMC General Funds.
(Rc.CE-103725/2020)

17/127- సూపరింటెండెంట్ ఇంజనీరు, ఆపరేషన్ విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారు, లారీ స్టాండు, భవానీపురం ఏరియాలో బహుళ అంతస్తుల నిర్మాణములు చేపట్టుచున్నందున విద్యుత్తు సరఫరా విస్తృతముగా ఏర్పాటు చేయవలసి వున్నది. ప్రస్తుతము సదరు ఏరియాకు 33/11 KV భవానీపురం సబ్ స్టేషన్ మరియు 33/11 KV రామరాజ్యనగర్ సబ్ స్టేషన్ ల నుండి విద్యుత్తు సరఫరా జరుగుచున్నదనియు కాని ఆయా ఎరియాలలోనే ఇప్పటికే ఎక్కువగా విధ్యుత్తు వినియోగము జరుగుచున్నదనియు విద్యుత్తు వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారనియు తెలియజేసియున్నారు. ప్రస్తుతము సదరు ఏరియాలో కొత్త కనెక్షన్ల కొరకు వినియోగదారులు ఇ-సేవ ద్వారా ఎక్కువ ఆర్జీలను దాఖలు పరచియున్నారనియు సదరు వినియోగదారులకు ప్రస్తుతము వున్న సబ్ స్టేషన్ ద్వారా కనెక్షన్లను ఇచ్చుటకు అవకాశము లేదని తెలియజేసియున్నారు.

కావున సదరు ఏరియాలో విద్యుత్తు వినియోగము పెరుగుతున్నందున ప్రస్తుతము మరియు భవిష్యత్తులో విద్యుత్తు వినియోగములో ఇబ్బందులను అధిగమించుటకుగాను క్రొత్తగా ఒక 33/11 KV సబ్ స్టేషన్ ను లారీ స్టాండు, భవానీపురం ఏరియాలో ఏర్పాటు చేయవలసి వున్నది.

పై కారణాల దృష్ట్యా విజయవాడ నగరపాలక సంస్థకు కొత్తగా ఒక 33/11 KV సబ్ స్టేషన్ ను లారీ స్టాండు, భవానీపురం ఏరియాలో ఏర్పాటు చేయుటకు స్థలమును ఉచితముగా సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి ఇవ్వవలసినదిగా ఆదేశాలు జారీ చేసి యున్నారని వారి లేఖ No.SE/O/VJA/ADE/AAE7/Tech/D.No.231/18, dt.29-01-2018 నందు తెలియజేసియున్నారు. మరియు విజయవాడ గౌరవ మాజీ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ జలీల్ ఖాన్ గారు 33/11 KV సబ్ స్టేషన్ ను లారీ స్టాండు, భవానీపురం ఏరియాలో నిర్మించుటకు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి 33/11 KV సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయుటకు స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

భవానీపురం ఏరియా నందు కనీసము 15 మీ. x 20 మీ. ఖాళీ స్థలమును 33/11 KV సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు స్థలమును సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వారికి కేటాయించవలసినదిగా ADE, APSPDCL వారు కోరినారు. దానిపై విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు నెం.1, బ్లాక్ నెం.3, ఎన్.టి.ఎస్. నెం.132/A మరియు 135 PWD కరకట్ట భూమిని గుర్తించడమైనది. సదరు భూమిలో కొంత భాగము ఇండ్ల స్థలములకు అర్బన్ తాహిశీల్దార్ వారు ది.11-04-1995న పట్టాలు ఇచ్చియున్నారు. ప్రస్తుతము సదరు భూమిలో గృహముల సముదాయము ఉన్నందున కరకట్ట లేనందున APSPDCL వారికి 33/11 KV సబ్ స్టేషన్ నిమిత్తము విస్తీర్ణము 382.33 చ.గ. లేదా 319.6766 చ.మీ. ల భూమిని అలాట్ చేయవచ్చని టౌన్ ప్లానింగ్ టౌన్ సర్వేయర్ గారు రిమార్కులు వ్రాసి యున్నారు.

కావున సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి 33/11 KV కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు వార్డు నెం.1, బ్లాక్ నెం.3, ఎన్.టి.ఎస్. నెం.132/A మరియు 135 PWD కరకట్ట భూమిలో 382.33 చ.గ. లేదా 319.6766 చ.మీ. కేటాయించుట మరియు సదరు స్థలము ఖరీదు జిల్లా కలెక్టర్ గారు నిర్ణయించిన రేటు ప్రకారము ధర నిర్ణయించి సదరు నగదు APSPDCL వారు నగరములో పోల్స్ షిఫ్టింగ్ నకు సర్దుబాటు చేయు షరతుపై కేటాయించు విషయములో కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-105230/2018)

18/128- ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు G.O.Ms.No.145, తేది.18-06-2015 వారికి ఆంధ్రప్రదేశ్ CRDA యాక్ట్ 2014 సెక్షన్ 10(1)(c)(i) ప్రకారముగా విజయవాడ నగరపాలక సంస్థ సుందరీకరణ మరియు అబివృద్ధికి కమీషనర్, నగరపాలక సంస్థ వారికి డ్రైనేజీ నిర్మాణం & నిర్వహణ మురుగునీటి, రోడ్ స్వీపింగ్, సుందరీకరణ, వీధి దీపాలు, వీధి ఫర్నిచర్, పట్టణ రూపకల్పన మొదలగువాటిని అప్పగిస్తూ, ఈ పనులు నిర్వహించడానికి అవసరమైన నిధులను గ్రామ పంచాయతీలు మరియు ఎ.పి.సి.ఆర్.డి.ఎ నిధుల నుండి నిష్పత్తిలో 50:50 కేటాయించుటకు గాను జిల్లా కలెక్టర్, కృష్ణా, CRDA కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ మరియు జిల్లా పంచాయితీ అధికారులను కమిటీ సభ్యులుగా నియమించడమైనది మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారికి సదరు పనులను చేపట్టుటకు గాను అవసరమైన అధికారులను / ప్రైవేటు ఏజెన్సీలను నిర్వహించమని ఆదేశించినారు.

అందుపై పైన తెలియజేసిన గవర్నమెంట్ ఉత్తర్వుల ద్వారా నగరపాలక సంస్థకు నిర్దేశించిన పనులలో స్వీపింగ్ వాహనాలతో రహదారులను స్వీపింగ్ చేస్తూ మరియు నిర్వహణ కొరకు అంచనాలు తయారు చేసి టెండర్ పద్ధతిపై పనిని పూర్తి చేయడమైనది. కాగా సదరు పనికి నిర్దేశించబడిన మొత్తమును నగరపాలక సంస్థకు చెల్లించవలసినదిగా APCRDA వారికి పలుమార్లు ఈ కార్యాలయపు లేఖ ది.04-09-2017ద్వారా కోరగా సదరు విషయముపై

ఇప్పటి వరకు ఏ విధమైన స్పందనను తెలియజేసి ఉండలేదు. నగరపాలక సంస్థ చేపట్టిన పని వివరములను ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

| వరుస సంఖ్య | పని యొక్క వివరము | అంచనా విలువ లక్షలలో | పూర్తి చేసిన పనికి చెల్లించవలసిన మొత్తము రూ. లక్షల లో | కాంట్రాక్టర్ పేరు |
|---|---|---|---|---|
| 1 | Engaging of truck mounted road Sweeping Machine of 6.5 cum hooper capacity, on hire basis from Ramavarapadu Ring to NSC Bose nagarkatta through outer ring flyover | 95.00 | 80.01 | M/s.Ananya Enviro Engineers, Hyderabad |

కావున పైన తెలియజేసిన పనుల నిర్వహణ పూర్తి అయినందున సదరు కాంట్రాక్టర్ గారికి బిల్లు మొత్తమును చెల్లించవలసి ఉన్నందున మరియు APCRDA వారి నుండి ఇప్పటి వరకు నిర్దేశించిన నిధులను విడుదల చేయుటలో ఏ విధమైన ప్రత్యుత్తరము ఇప్పటివరకు ఈ కార్యాలయమునకు అందనందున, పైన పేర్కొనబడిన పనులను నగరపాలక సంస్థ వారిచే ప్రత్యక్షముగా నిర్వహించుటచే కాంట్రాక్టుదారునికి సదరు కాంట్రాక్టు మొత్తమును ముందస్తుగా నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకుగాను పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి పూర్తి చేసిన పనికి మొత్తము రూ.80.01 లక్షలు చెల్లించుటకు అనుమతి కోరుచూ పై తెలిపిన గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము APCRDA వారి నుండి సదరు నిధులు విడుదలైన పిదప సంస్థ జనరల్ ఫండ్స్ కు జమ చేయుటకు ఈ క్రింది పొందుపరచబడిన విధముగా

a) పైన పేర్కొనబడిన పని నగరపాలక సంస్థ వారిచే ప్రత్యక్షముగా నిర్వహించుటచే కాంట్రాక్టు దారునికి సదరు కాంట్రాక్టు మొత్తమును ముందస్తుగా నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు గాను పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి పూర్తిచేసిన పనికి మొత్తము రూ.80.01 లక్షలు చెల్లించుటకు,
b) సదరు కాంట్రాక్టుదారునికి పూర్తి చేసిన పనికి మొత్తము రూ.80.01 లక్షలు పై తెలిపిన గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము APCRDA వారి నుండి సదరు నిధులు విడుదలైన పిదప నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ కు జమచేయుటకు.

కావున పైన తెలిపిన a మరియు b లను కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.V1-136097/2017)

19/129- బుడమేరు కాలువ (Rivulet) మైలవరంలో మొదలయ్యి జక్కంపూడి నుండి గుణదల మీదుగా కొల్లేరు వరకు ప్రవహించుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జక్కంపూడి నుండి గుణదల వరకు ప్రవహించుచున్నది. సదరు బుడమేరు ఇరువైపులా చాలా కాలనీలు అనగా రామకృష్ణాపురం, విజయదుర్గానగర్, మధురానగర్, కార్మికనగర్, దేవినగర్ అను పలు కాలనీలు అభివృద్ధి చెందుచున్నవి. ఈ కాలనీల లోని కొంతమంది బుడమేరును

ఆక్రమించుట మరియు స్థానికులు వివిధ రకాలైన చెత్త, టాయిలెట్ వ్యర్థములు బుడమేరు లోనికి వేయుట జరుగుచున్నది.

నగర పరిధిలో ప్రవహించుచున్న బుడమేరు సరిపడు ప్రవాహము లేక మురుగు నీరు నిలువ ఉండుట వలన దోమలు అభివృద్ధి చెందుచున్నవి మరియు మురుగు వాసన వచ్చుచున్నది. స్థానికులకు పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నవి.

విజయవాడ సెంట్రల్ MLA శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు డివిజన్ పర్యటన నందు అధికారులకు బుడమేరు నందు చెత్తను తొలగించి, కరకట్టను చక్కగా సుందరీకరణ చేయవలసిందిగా అధికారులకు సూచించడమైనది.

అందువలన ప్రస్తుతము మురుగు కాలువగా వున్న బుడమేరును సుందరీకరించి (బందరు కాలువ వలె) ఆహ్లాదకరమైన వాతావరణం తీర్చిదిద్దుటకు నిర్ణయించినారు.

కావున ఈ క్రింది తెలిపిన పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount |
|---|---|---|
| 1 | Rejuvenation of Budameru canal bund from Rajareswaripet to Ayodhyanagar (Budameru Bridge) (Reach-1). | Rs.950.00 Lakhs. |
| 2 | Rejuvenation of Budameru canal bund from Devinagar to Gunadala (Reach-2). | Rs.450.00 Lakhs. |
| 3 | Construction of Bridge connecting to Madhya katta (Budameru Katta) to Madhuranagar on Eluru canal. | Rs.500.00 Lakhs. |

పై పేర్కొన్న అంచనా వ్యయమును ఇరిగేషన్ డిపాజిట్ ఫండ్ G.O.Ms.No.6, Irrigation and CAD (PW-CA-III) Department, Dt.27.1.2014 (బుడమేరు డెవలప్మెంట్ ఫండ్) రూ.47.52 కోట్లలో మిగిలిన నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదించిన ప్రియాంబులు ప్రభుత్వము వారికి పరిపాలనా ఆమోదముకై పంపుట కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-103816/2020)

20/130- ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు G.O.Ms.No.145, తేది.18-06-2015 వారికి ఆంధ్రప్రదేశ్ CRDA యాక్ట్ 2014 సెక్షన్ 10(1)(c)(i) ప్రకారముగా విజయవాడ నగరపాలక సంస్థ సుందరీకరణ మరియు అభివృద్ధికి కమీషనర్, నగరపాలక సంస్థ వారికి డ్రైనేజీ నిర్మాణం & నిర్వహణ మురుగునీటి, రోడ్ స్వీపింగ్, సుందరీకరణ, వీధి దీపాలు, వీధి ఫర్నిచర్, పట్టణ రూపకల్పన మొదలగు వాటిని అప్పగిస్తూ, ఈ పనులు నిర్వహించడానికి అవసరమైన నిధులను గ్రామ పంచాయతీలు మరియు ఎ.పి.సి.ఆర్.డి.ఎ నిధుల నుండి నిష్పత్తిలో 50:50 కేటాయించుటకు గాను జిల్లా కలెక్టర్, కృష్ణా, CRDA కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ మరియు జిల్లా పంచాయితీ

అధికారులను కమిటి సభ్యులుగా నియమించడమైనది మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారికి సదరు పనులను చేపట్టుటకు గాను అవసరమైన అధికారులను / ప్రైవేటు ఏజెన్సీలను నిర్వహించమని ఆదేశించినారు.

అందుపై పైన తెలియజేసిన గవర్నమెంట్ ఉత్తర్వుల ద్వారా నగరపాలక సంస్థకు నిర్దేశించిన పనులలో స్వీపింగ్ వాహనాలతో రహదారులను స్వీపింగ్ చేస్తూ మరియు నిర్వహణ కొరకు అంచనాలు తయారు చేసి టెండర్ పద్ధతిపై పనిని పూర్తి చేయడమైనది. కాగా సదరు పనికి నిర్దేశించబడిన మొత్తమును నగరపాలక సంస్థకు చెల్లించవలసినదిగా APCRDA వారికి పలుమార్లు ఈ కార్యాలయపు లేఖ ది.15-10-2018 మరియు 10-10-2019 ద్వారా కోరగా సదరు విషయముపై ఇప్పటివరకు ఏ విధమైన స్పందనను తెలియజేసి ఉండలేదు. నగరపాలక సంస్థ చేపట్టిన పని వివరములను ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

| వరుస సంఖ్య | పని యొక్క వివరము | అంచనా విలువ లక్షల లో | పూర్తి చేసిన పనికి చెల్లించవలసిన మొత్తము రూ. లక్షల లో | కాంట్రాక్టర్ పేరు |
|---|---|---|---|---|
| 1 | Sweeping, cleaning, Collection and disposal of dust / Garbage along National High way on both sides from Gannavaram Airport to Ramavarapadu Junction with truck mounted Road Sweeping Machine and Engage labour for maintaining the Central Dividers, Shoulders and footpaths for a period of One Year | 172.50 | 102.28 | M/s.Ananya Enviro Engineers, Hyderabad. |

కావున పైన తెలియజేసిన పనుల నిర్వహణ పూర్తి అయినందున సదరు కాంట్రాక్టర్ గారికి బిల్లు మొత్తమును చెల్లించవలసి ఉన్నందున మరియు APCRDA వారి నుండి ఇప్పటివరకు నిర్దేశించిన నిధులను విడుదల చేయుటలో ఏవిధమైన ప్రత్యుత్తరము ఇప్పటివరకు ఈ కార్యాలయమునకు అందనందున, పైన పేర్కొనబడిన పనులను నగరపాలక సంస్థ వారిచే ప్రత్యక్షముగా నిర్వహించుటచే కాంట్రాక్టుదారునికి సదరు కాంట్రాక్టు మొత్తమును ముందస్తుగా నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు గాను పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి పూర్తి చేసిన పనికి మొత్తము రూ.102.28 లక్షలు చెల్లించుటకు అనుమతి కోరుచూ పై తెలిపిన గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము APCRDA వారి నుండి సదరు నిధులు విడుదలైన పిదప నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ కు జమ చేయుటకు ఈ కింది పొందపరచబడిన విధముగా

a) పైన పేర్కొనబడిన పని నగరపాలక సంస్థ వారిచే ప్రత్యక్షముగా నిర్వహించుటచే కాంట్రాక్టు దారునికి సదరు కాంట్రాక్టు మొత్తమును ముందస్తుగా నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు గాను పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి పూర్తి చేసిన పనికి మొత్తము రూ.102.28 లక్షలు చెల్లించుటకు,

b) సదరు కాంట్రాక్టు దారునికి పూర్తి చేసిన పనికి మొత్తము రూ.102.28 లక్షలు పై తెలిపిన గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము APCRDA వారి నుండి సదరు నిధులు విడుదలైన పిదప నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ కు జమ చేయుటకు.

కావున పైన తెలిపిన a మరియు b లను కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.V1-135693/2018)

21/131- విజయవాడ నగరపాలక సంస్థ అజిత్ సింగ్ నగర్ నందు గల చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్ ను తయారు చేయు కర్మాగారములు కొన్ని సంవత్సరముల నుండి పని చేయక పోవడం వలన సదరు ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతము నందు సుమారు 2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్థములు 3మీ. నుండి 5మీ.ల ఎత్తుకు పెద్ద పెద్ద గుట్టలుగా ఏర్పడి రమారమి 32 ఎకరముల విస్తీర్ణంలో వ్యాపించి వున్నవని అంచనా వేయుట జరిగినది. తదుపరి వ్యర్ధముల నుండి వచ్చు మీథేన్ గ్యాస్ వలన తరచుగా సదరు ప్రాంతమంత పొగ మరియు మంటలు వ్యాపించుట వలన చుట్టుపక్కల నివసించు ప్రాంత ప్రజలకు తీవ్ర అసౌకర్యములు మరియు అనారోగ్యములు కలుగుచున్నవి.

పైన పేర్కొన్న సమస్యను శాశ్వతముగా పరిష్కరించు భాగములో చర్యలు చేపట్టుటకు గాను గౌరవ కౌన్సిల్ వారు ఎక్సెల్ ప్లాంట్ నందు నిల్వ ఉన్న చెత్త వ్యర్ధములను MSW రూల్స్ ప్రకారము బయో మైనింగ్ పద్ధతి ద్వారా శాస్త్రీయముగా తొలగించుటకు, సదరు పనిని చేయుటకు గాను సి.ఆర్.నెం.559, తేది: 21-02-2017 మరియు సి.ఆర్.నెం.08, తేది: 11-04-2018 ప్రకారము ఆమోదము ఇచ్చియున్నారు.

తదుపరి సదరు పని చేయుటకు RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్) పద్ధతిపై ఆన్ లైన్ ద్వారా టెండర్ పిలువగా M/s. Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారు చెత్త వ్యర్ధములను బయో మైనింగ్ పద్ధతి ద్వారా శాస్త్రీయముగా తొలగించుటకు మెట్రిక్ టన్నుకు రూ.842/-ల చొప్పున రేటును కోట్ చేసినారు. 2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్ధములు తొలగించుటకు అగు మొత్తము 24.95 కోట్లు ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారు C.R No.8, ది.11-04-2018న ఆమోదిస్తూ 12వ ఆర్ధిక సంఘం వారిచే విడుదల చేయబడిన రూ.9.00 కోట్లు పోను మిగతా రూ.15.95 కోట్లు స్వచ్ఛ భారత్ నిధుల నుండి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి గాని మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించి లేఖ సమర్పించినారు.

రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No: 890, తేది: 18-09-2018 MA & UD Dept., ప్రకారము సదరు పని చేపట్టుటకు రూ.24.95 కోట్లకు పరిపాలన ఆమోదము ఇచ్చియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన పరిపాలన ఆమోదము ప్రకారముగా రూ.2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్ధములను M/s. Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారు బయో మైనింగ్ పద్ధతి ద్వారా శాస్త్రీయముగా తొలగించటమైనది.

ఇంకను అక్కడక్కడ ఉన్న చెత్త యొక్క పరిమాణము నిర్ధారణ నివేదిక కొరకు ఎ.పి స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఐ.టి & సి డిపార్ట్మెంట్, విజయవాడ వారిని సంప్రదించగా వారు మొత్తము 44.31 ఎకరాలలో 23.26 ఎకరాలలో అక్కడక్కడ 5 మీటర్ల ఎత్తు వరకు మరియు భూగర్భ స్థాయి చెత్త కంటే 1 అడుగు లోతు వరకు ఉన్న చెత్త 55,830.31 టన్నులుగా ఉన్నదని నివేదిక ఇచ్చియున్నారు.

55,830.31 టన్నుల చెత్త ఇప్పటికే ఉన్న డంప్ సైట్ వద్ద సుమారు 23.26 ఎకరాల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నటువంటి చెత్తను ఇంతకు పూర్వము ఆమోదం పొందిన రేటు ఒక్క టన్నుకు రూ.842/- రూపాయలతో అంచనా తయారు చేయగా మొత్తము విలువ రూ.4,73,20,000/- (QC@0.65% తో కలిపి) గా వచ్చియున్నది. SWM పనులకు జీఎస్టీ మినహాయింపు కారణంగా అసలు పరిపాలనా మంజూరులో రూ.24.95 Crs లో రూ.3.76 Crs మిగిలి ఉన్నది. ప్రస్తుతము అంచనా విలువ రూ.4,73,20,000/- కు మిగులు రూ.3,76,00,000/- ఉన్నది. కావున అదనపు ఖర్చు రూ.97,20,000/- మరియు సదరు పనిని M/s.Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారి ద్వారా పూర్తి చేయుటకు గాను కౌన్సిల్ వారు C.R No.25, ది.11-09-2019 న ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించి లేఖ సమర్పించినారు.

తదుపరి తెలియజేయునది ఏమనగా డంప్ సైట్లోని చెత్త వ్యర్ధములను బయో మైనింగ్ పద్ధతి ద్వారా శాస్త్రీయముగా తొలగించుటకు అగు మొత్తము ఖర్చు రూ.25.922 కోట్లకు (రూ.24.95 కోట్లు పూర్వపు మంజూరు మరియు రూ.0.972 కోట్లు ప్రస్తుతం) లు గాను 12వ ఆర్ధిక సంఘం వారిచే విడుదల చేయబడిన రూ.9.00 కోట్లు మినహా రూ.16.922 కోట్లలో స్వచ్ఛ భారత్ నిధుల నుండి రూ.10.00 కోట్లు మరియు మిగిలిన 6.922 కోట్లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి వెచ్చించుటకు మరియు సదరు పనిని ప్రస్తుతము పని చేసిన సంస్థ M/s.Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode ద్వారా చేపట్టి అక్కడక్కడ ఉన్నటువంటి మొత్తం చెత్తను తొలగించి, చదును చేసి స్థలమును అప్పగించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No: 30, తేది: 13-01-2020 MA & UD Dept., పరిపాలన ఆమోదము ఇచ్చియున్నారు అని తెలియజేస్తూ ఈ క్రింద తెలిపిన విషయములను సమాచార నిమిత్తము మరియు ఆమోదము నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

a) 2,50,000 లక్షల టన్నుల చెత్త వ్యర్ధములు తొలగించుటకు అయిన ఖర్చు రూ.21,19,00,000/- మరియు ఇంకను తొలిగించవలసిన 55,830.31 టన్నుల చెత్తను మరియు వ్యర్ధ పదార్ధములను తొలగించుటకు అగు ఖర్చు రూ.4,73,20,000/- Q.C @ 0.65% తో మొత్తమును కలిపి రూ.25,92,20,000/- (అక్షరముల ఇరవై ఐదు కోట్ల తొంబై రెండు లక్షల ఇరవై వేలు మాత్రమే) కలిపి పరిపాలన ఆమోదము మరియు పై పనిని M/s.Zigma Global Environ Solutions Pvt.Ltd, Erode వారితో చేయించుటకు ప్రభుత్వము వారు పైన తెలిపిన G.O. లో అనుమతి ఇచ్చుట జరిగినది.

b) చెత్త మరియు వ్యర్థ పదార్థములను తొలగించుటకు అగు ఖర్చు రూ.25.922 కోట్లకు (రూ.24.95 కోట్లు పూర్వపు మంజూరు మరియు రూ.0.972 కోట్లు ప్రస్తుతం) లు గాను 12వ ఆర్థిక సంఘం వారిచే విడుదల చేయబడిన రూ.9.00 కోట్లు మినహా రూ.16.922 కోట్లలో స్వచ్ఛ భారత్ నిధుల నుండి రూ.10.00 కోట్లు మరియు మిగిలిన 6.922 కోట్లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థ వారిని ఆదేశించడమైనది.

కావున పైన తెలిపిన a మరియు b లను కౌన్సిల్ వారికి సమాచారమును తెలుపుతూ ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.సిఇ – 132462/2017)

22/132- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజర్-**1**, రెవిన్యూ ఆఫీసర్-**1**, అకౌంటెంట్-**1**, అడిషనల్ అకౌంటెంట్-**1** మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ / డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్-1 పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి.

ప్రస్తుతము అడిషనల్ అకౌంటెంట్ పోస్టు ఒకటి ది.**30-04-2020** నాటికి పదవీ విరమణ కారణముగాను, భవిష్యత్తులో నగరపాలక సంస్థ గ్రేటర్ స్థాయి పొందే అవకాశము ఉన్నందున మరియొక **3** లేదా **4** అసిస్టెంట్ కమీషనర్ పోస్టుల ఆవశ్యకత ఉండే అవకాశము ఉన్నందున మరియు మునిసిపల్ కమీషనర్ గ్రేడ్ **–II** పోస్టుల భర్తీ కొరకు ఫీడర్ కేటగిరి అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సూపరింటెండెంట్లుగా పని చేయుచున్న వారి నుండి 2 సంవత్సరములు నిండిన గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన వారి జాబితాను డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారికి పంపినందున సదరు పోస్టుల భర్తీ మూలముగా సుమారుగా మరియొక **2** పోస్టులు వచ్చు అవకాశము ఉన్నది. కావున, సుమారుగా **5** ఖాళీలు ఏర్పడవచ్చును.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరీ అయిన సూపరింటెండెంట్ క్యాడరు నుండి సీనియారిటీపై పదోన్నతి ఇవ్వవలసియున్నది. సదరు పోస్టులు **RPS-2015**లో రూ.**28940-78910** పే స్కేల్ నందు కలవు.

సదరు ఖాళీలు భర్తీ చేసుకొనుటకు అనుమతిస్తూ, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి లేఖ **Roc.No.2803/2011/K3,** తేది:**30-12-2013**న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారము సదరు పోస్టులను భర్తీ చేయుటకు అనుమతించి యున్నారు.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్, మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ / డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ క్యాడరు సంఖ్య ప్రతిదానికి 1 గా ఉన్నందున **SC, ST** అడిక్వసి ప్రశ్న ఉత్పన్నము కాదు మరియు సూపరింటెండెంట్ సీనియారిటి లిస్టు నందు గల శ్రీమతి బి.లక్ష్మి, సూపరింటెండెంట్ తనకు తదుపరి పదోన్నతులు Relinquish చేసుకున్నందున, పదోన్నతుల జాబితాలో ఆమె యొక్క

పేరును తొలగించి ఈ క్రింది తెలిపిన పేర్లతో ఫైనల్ సీనియారిటీ లిస్టు నందలి తదుపరి వారి నుండి పదోన్నతులు కల్పించవచ్చును.

| S. No. | Name of the Employee | Present Designation | Date of Birth | Date of Appointment as Superin-tendent | Social Status | Educational Qualification | Whether Account Test passed | Whether Disciplinary Cases pending | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | D. Venkateswara Rao | Supdt. | 14-03-1963 | 31-12-2010 | OC | B.Com. | Passed | No | - |
| 2 | B. Srinivasa Rao | Supdt. | 15-04-1965 | 30-08-2014 | BC-D | M.A | Passed | Charges pending in DMA Office | - |
| 3 | M. Vijayalakshmi | Supdt. | 12-10-1962 | 30-08-2014 | OC | B.A | Passed | No | - |
| 4 | K.V. Ramana | Supdt. | 01-01-1962 | 15-05-2015 AN | OC | B.Com. | Passed | No | PHC |
| 5 | D. Padmavathi | Supdt. | 15-05-1961 | 01-05-2017 | BC | B.Com. | Passed | No | |

కావున, భవిష్యత్తులో ఏర్పడబోయే మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ అడిషనల్ అకౌంటెంట్ మరియు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ / డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసుకొనుటకుగాను పై 5 మందితో కూడిన ప్యానల్ ను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-134922-18 E.No-624470)

23/133- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజు వారి కాంట్రాక్టు పద్ధతిపై 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు చెత్త తరలించు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లేసర్లు C.R నెం-11, ది.08-08-2019 ప్రకారముగా పని చేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున ఈ 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లను మరొక్క 183 రోజులకు అనగా ది:01.04.2020 నుండి 30.09.2020 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకుగాను అంచనాలను ఈ కింది విధముగా తయారు చేయడమైనది.

| **క్రమ సంఖ్య** | **సిబ్బంది** | 01-04-2020 **నుండి** 30-09-2020 **వరకు** | **నిర్ణయించబడిన వేతనం రూ.** | **అంచనామొత్తము రూ.** |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు(65) | 65 X 183రోజులు = 11895 పని దినములు | 570 **రోజునకు** | 67,80,150/- |
| | | | | **67,80,150/-** |
| Add ఇ.యస్.ఐ @ 3.25 % | | | | 2,20,355/- |
| Add ప్రొవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 8,81,420/- |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% on ECV | | | | 3,39,008/- |
| **మొత్తము** | | | | **82,20,933/-** |
| **లేక మొత్తము** | | | | **82,21,000/-** |

కావున పైన పేర్కొనబడిన 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు 183 రోజులు పాటు వీరి సేవలు వినియోగించుటకు, స్కిల్డ్ వర్కర్లకు SoR 2019-2020 ప్రకారముగా రోజుకు రూ.570/- చొప్పున వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం రూ.82,21,000/- మంజూరు చేయుటకు నున్ను, మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. వి2-102019/2020)

24/134- వివిధ నగరముల నందు అడ్వర్ టైజ్ మెంట్ బోర్డులు మరియు బ్యానర్లు కూలిపోయి ప్రాణ నష్టం జరిగిన సంఘటనల దృష్ట్యా విజయవాడ నగరపాలక సంస్థ నందు అనధికారముగా ఉన్న అడ్వర్ టైజ్ మెంట్ బోర్డులను నియంత్రించుటకు గాను అనధికార బ్యానర్లు హోర్డింగ్ లపై చర్యలు తీసుకొనుటకు అనధికార బ్యానర్లకు గాను జరిమానా మరియు ఆక్రమణ రుసుముగా ఒక బ్యానరుకు 2.5 చ.మీ. లోపు రూ.5,000/-లు చొప్పున ప్రతి 2.5 చ.మీ. యూనిట్ కు రూ.5,000/- పెంచుతూ రూ.1,00,000/-ల వరకు అపరాధ రుసుము వసూలు చేయుటకు మరియు అనధికార హోర్డింగ్ బోర్డులకు 2.5 చ.మీ. వరకు రూ.8,000/-లు చొప్పున ప్రతి 2.5 బోర్డు చ.మీ. బోర్డు ఏరియాకు రూ.8,000/- పెంచుతూ మరియు లైటింగ్ ఉన్న బోర్డు మరియు హోర్డింగ్ లకు 100 అదనపు రుసుము విధిస్తూ రూ.2,00,000/- వరకు జరిమానా మరియు ఆక్రమణ పన్ను క్రింద వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

మరియు పై ఉదహరించిన అనధికార / బ్యానర్ల / బోర్డులకు సంబంధించిన జరిమానా రుసుములను చెల్లించని యెడల వారి యొక్క ఆధారాలు లభ్యమైన యెడల ఆస్తిపన్నుతో పాటు జరిమానా మొత్తము వసూలు చేయుట లేదా ట్రేడ్ లైసెన్స్ లేదా ఏజెన్సీ రిజిస్ట్రేషన్లను రద్దు పరచుటకు సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది.

అడ్వర్ టైజ్ మెంట్ ఏజెన్సీలను రిజిస్ట్రేషన్ చేయుటకు సంవత్సర కాలమునకు రూ.10,000/-లు రిజిస్ట్రేషన్ ఫీజుగా వసూలు చేయుటకు మరియు ప్రస్తుతము ఉన్న మాన్యువల్ పద్ధతి నుండి ఆన్ లైన్ విధానమును మార్చుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచిన ఆఫీసు సూచన చవటమైనది.

(Rc.G1-163030/2010)

25/135- విజయవాడ నగర నడిబొడ్డున గాంధీనగర్ ప్రాంతము నందు నగరపాలక సంస్థచే చాలా కాలము నుండి స్విమ్మింగ్ పూల్ నిర్వహణ జరుగుచున్నది. ఈ స్విమ్మింగ్ పూల్ ను ఆనుకొని జింఖానా గ్రౌండ్ కలదు. ఈ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణం మరియు జింఖానా గ్రౌండ్ లను ఆధునీకరించుటకు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము, టాయిలెట్స్ నిర్మాణము, గ్రీన్ రూమ్స్ నిర్మాణము, జాగింగ్ ట్రాక్ ఏర్పాటు, ఎంట్రన్స్ గేట్లు ఏర్పాటు, ల్యాండ్ స్కేప్ ఏర్పాటు మొదలగు ప్రతిపాదనలు చేయడమైనది.

పై ప్రతిపాదనలకు సంబంధించి రూ.118.39 లక్షలలో అంచనాలు తయారు చేయడమైనది. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వెచ్చించుటకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-103800/2020)

26/136- విజయవాడ నగర నడిబొడ్డున గాంధీనగర్ ప్రాంతము నందు నగరపాలక సంస్థచే చాలా కాలము నుండి స్విమ్మింగ్ పూల్ నిర్వహణ జరుగుచున్నది. ఈ స్విమ్మింగ్ పూల్ ను ఆనుకొని జింఖానా గ్రౌండ్ కలదు. ఈ స్విమ్మింగ్ పూల్ మరియు జింఖానా గ్రౌండ్ లను ఆధునీకరించుటకు స్విమ్మింగ్ పూల్ ఆధునీకరణ, సెక్యూరిటీ రూమ్ నిర్మాణము, కాంపౌండ్ వాల్ నిర్మాణము, గ్యాలరీ నిర్మాణము, జిమ్ రూమ్ నిర్మాణము, చిన్న పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు, యోగా లాన్ నిర్మాణము మొదలగు ప్రతిపాదనలు చేయడమైనది.

ఈ ప్రతిపాదనలకు సంబంధించి రూ.181.61 లక్షలలో అంచనాలు తయారు చేయడమైనది. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వెచ్చించుటకు అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-103725/2020)

27/137- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్ – I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు మరియు ఇతర గ్రీనరీలకు వాటరింగ్ చేయుటకు గాను 8 వాటర్ ట్యాంకులు (4000 లీటర్లు కెపాసిటి) అవసరము. టెండర్ ద్వారా వాటర్ ట్యాంకర్లను సప్లయ్ చేయు కాంట్రాక్టు శ్రీ Ch.రాంబాబు గారికి ఒక సంవత్సరమునకు టెండరు కేటాయించబడింది. ప్రస్తుత టెండరు కాలము ది.23-06-2018తో ముగిసినది. తదుపరి టెండర్ ప్రక్రియ ఆలస్యము అయినందున గతములో కేటాయించిన రేట్లు ప్రకారము రూ.60,69,168/-లకు మరియొక 13 నెలల 07 రోజులు అనగా 24-06-2018 నుండి 31-07-2019 వరకు గల కాలమునకు 8 వాటర్ ట్యాంకర్లు 4000 లీటర్లు కెపాసిటి సప్లయ్ చేయుటకు గాను కాంట్రాక్టర్ అయిన CH.రాంబాబుకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగించడమైనదని నగర పరిధిలో నూతనముగా సెంట్రల్ డివైడర్లు, కెనాల్ ఫ్రంట్ పార్కులు, గ్రీన్ బెల్ట్ లు మరియు మొదలుగునవి అభివృద్ధి చేయుట జరిగినది.

కావున నగర పరిధిలో గ్రీనరీ సంరక్షించుటకు గాను 8 వాటర్ ట్యాంకర్లతో రోజునకు ఒక్కొక్క ట్యాంకర్ ద్వారా 8 ట్రిప్పులు నీటి సరఫరా చేయుటకు 13 నెలల 07 రోజులు కాలమునకు టెండర్ పక్రియ ఆలస్యం అయినందున అత్యవసర కారణముగా కమీషనర్ గారి అనుమతితో 31-05-2019 వరకు చెల్లించుట జరిగినది మరియు 01-06-2019 నుండి 30-07-2019 వరకు చెల్లించవలసిన బిల్లును ఎకౌంటు సెక్షన్ కు పంపించగా ఆడిట్ శాఖ వారు కౌన్సిల్ వారి తీర్మానం చేసి పంపవలసినదిగా తెలియచేసియున్నారు అనగా 24-06-

2018 నుండి 31-07-2019 కాలము పొడగించుచు ఆఫీస్ వారు తీసుకున్న చర్యను ratification చేయుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.H1-152277/16)

28/138- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మనెంట్ వర్కర్స్ మరియు 22 DWCUA/CMEY గ్రూపుల ద్వారా సుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్స్ ను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మనెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకు గాను (యుసిడి) ద్వారా 144 మంది వర్కర్స్ 22 గ్రూపుల ద్వారా పై నిబంధనలకు అనుగుణంగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపరిచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాలపరిమితి 31-03-2019 వరకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.81, తేది.22-06-2019 నందు వారిని కొనసాగించుటకు ఆమోదించియున్నారు.

సదరు వర్కర్స్ నకు గవర్నమెంట్ వారి G.O.Ms.No.151, Dt.08-08-2016 ననుసరించి కనీస వేతనము రూ.12000/-లు చెల్లించవలసి యున్నది. 1 సం. కాలమునకు గాను అనగా 144 మంది వర్కర్లకు గాను ది.01-04-2020 నుండి ది.31-03-2021 వరకు సుమారుగా రూ.200 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతో పాటుగా ఇన్సూరెన్సు, ఇ.పి,ఎఫ్ లందు యజమాని వాటాతో సహా కలిపి మరియు ఇ.ఎస్.ఐ. కూడ చెల్లించవలసి యున్నది. సదరు ఖర్చు నిమిత్తం 2020-2021 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యు మరియు తోటల నిర్వహణ పద్దు నెం.230-51-01 నందు రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున, సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని 1 సం. కాలముపాటు అనగా ది.01-04-2020 నుండి 31-03-2021 వరకు కొనసాగించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.No.-H2-127725/15)

29/139- శ్రీమతి టి.భాను, యస్.జి.టి., యం.పి.ఏ.పి. స్కూల్, రామవరప్పాడు, కృష్ణా జిల్లా నుండి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ నకు స్పౌస్ గ్రౌండ్స్ నిబంధనలకు బదలీ చేయమని డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మచిలీపట్టణం వారిని కోరియున్నందున డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్,

మచిలీపట్టణం వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 12 యస్.జి.టి. పోస్ట్ లు ఖాళీ ఉన్నందున సదరు శ్రీమతి టి.భాను, యస్.జి.టి., యం.పి.ఏ.పి. స్కూల్, రామవరప్పాడు, కృష్ణా జిల్లా నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ సంస్థకు స్పౌస్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.
(ఆర్.సి. K2-100452/20)

30/140- శ్రీమతి కె.ఆషాలత, యస్.జి.టి., యం.పి.పి.యస్. మోడల్ స్కూల్, రుద్రసముద్రం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా నుండి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ నకు మెడికల్ గ్రౌండ్స్ నిబంధనలకు బదిలీ చేయమని డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నందున డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారిని కౌన్సిల్ రిజల్యూషన్ కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 12 యస్.జి.టి. పోస్ట్ లు ఖాళీ ఉన్నందున సదరు శ్రీమతి కె. ఆషాలత, యస్.జి.టి., ప్రకాశం జిల్లా నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ సంస్థకు మెడికల్ కేసు నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయుటకు సంబంధించి No Objection Certificate విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.
(ఆర్.సి.K2-103341/20)

31/141- విజయవాడ నగరపాలక సంస్థ యందు 17 సూపరింటెండెంటు పోస్టులు శాంక్షన్ కాబడియున్నవి. 2019-2020 సంవత్సరమునకుగాను ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

2019-2020 ప్యానల్ సంవత్సరము నందు ఈ క్రింది తెలిపిన ఖాళీలు ఏర్పడు అవకాశము కలదు.

| | | | |
|---|---|---|---|
| 1. | పదవీ విరమణ సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులు | - | 1 |
| 2. | మేనేజర్ మరియు రెవిన్యూ ఆఫీసర్ పదోన్నతి కారణముగా ఏర్పడిన పోస్టులు | - | 2 |
| 3. | ఏప్రిల్ -2020 న అడిషనల్ అకౌంటెంట్ పదవీ విరమణ కారణముగా ఏర్పడు ఖాళీ | - | 1 |
| 4. | గ్రేడ్-II కమీషనర్ పదోన్నతుల కారణముగా ఏర్పడు ఖాళీలు | - | 2 |
| | **మొత్తము** | | 6 |

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.366, యం.ఎ. అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది:17-04-1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

కావున, సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన 15 మంది సీనియర్ అసిస్టెంట్లతో 2020-21 సంవత్సరమునకు ప్యానల్ ను తయారు చేయడమైనది.

| Sl. No. | Name | Date of Birth | Date of Joining in the present cadre as Sr.Asst. | Caste | Educational Qualifications | Whether passed L.B.E. Test or not | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | P. Satyanarayana | 11/05/1961 | 12-10-10AN | BC-D | Passed S.S.C. Type Higher & Lower (E & T) | Passed | |
| 2 | T. Nageswara Rao | 06/04/1974 | 3-12-2010 | ST | M.Com Type Higher & Lower (E & T) | Passed | |
| 3 | N. Koteswara Rao | 04/07/1965 | 8-2-11 | SC | B.A | Passed | |
| 4 | N.V.D.V. Prasad | 16/12/1960 | 8-2-11 | BC-D | SSC | Passed | |
| 5 | M. John Prasad | 04/08/1967 | 8-2-11 | SC | B.Com | Passed | Charges Pending. |
| 6 | U.S.H. Venu Gopal | 05/06/1970 | 6-4-11 | OC | Intermediate | Passed | |
| 7 | V. Prabhavathi | 15/05/1965 | 13-04-11 AN | OC | BA | Passed | |
| 8 | K.Sarada Rani | 01/07/1969 | 14-03-2013 | ST | B.A | Passed | |
| 9 | G.V. Sai | 12/08/1969 | 14-03-2013 | OC | Intermediate | Passed | |
| 10 | M. Nirmala | 30/08/1960 | 30-08-2014 | OC | B.Com | Not passed | |
| 11 | B. Nagamani | 24/06/1962 | 30-08-2014 | OC | BA | Passed | |
| 12 | B.Sobhadevi | 12/08/1968 | 30-08-2014 | SC | B.A. | Passed | |
| 13 | M.Lalitha Devi | 15/08/1968 | 30-08-2014 | OC | B.Sc | Passed | |
| 14 | P.Sabitha | 15/06/1968 | 30-08-2014 | BC | Intermediate | Passed | |
| 15 | D. Eswar | 13/09/1966 | 30-08-2014 | SC | Intermediate | Passed | |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్ధుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 17 సూపరింటెండెంట్ల పోస్టులకుగాను 3 పోస్టులకు SC సామజిక వర్గ అభ్యర్ధులు మరియు 1 పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్ధి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్ధులు ఇద్దరు ST అభ్యర్ధి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టు భర్తీ చేయవలసియున్నది. ప్రస్తుతము 52వ రోస్టరు పాయింటు నుండి ఖాళీలు భర్తీ జరగవలసియున్నది.

రోస్టరు పాయింట్ నెం.52 SC నకు కేటాయించబడియున్నది. కానీ సీనియారిటీ లిస్టు నందు సీరియల్ నెం.3గా ఉన్న శ్రీ యన్. కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ SC అభ్యర్ధి అయినందున వారికి ప్రమోషను ఇచ్చిన వెంటనే SC అడక్వసీ పూర్తగును.

సీనియర్ అసిస్టెంట్ నుండి పదోన్నతులు పొందుటకు డిగ్రీ అర్హత అవసరమా లేదా అనే విషయముపై ప్రభుత్వము వారి నుండి స్పష్టీకరణ ఉత్తర్వులు అందవలసియున్నందున ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో పై తెలిపిన 15 మంది అభ్యర్ధులతో గల 2020-2021 సంవత్సర ప్యానల్ ను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.సి1-38970/93 E.No.15516)

32/142- In Vijayawada Municipal Corporation Limits there are 64 sanitary divisions and every day garbage is being collected from the households through Door to Door Basket Collection System in Two Bins system. As per the directions of the Government Dry Waste and Wet Waste are to be segregated and collected separately in Blue & Green Dust bins. The Vijayawada Municipal Corporation is incurring a huge expenditure for this work.

As per solid waste management Rules-2016 and Swachh Sarvekshan Rules / Guidelines it is mandatory for any urban local bodies to collect the charges for waste collection.

Therefore from 1st March, 2020 onwards collection of user charges system may be implemented in Two categories. An amount of Rs.50/- per month may be collected from the House holds who are segregating the garbage in Two Bin System as Dry and Wet and Rs.100/- per month the House holds who are not segregating the garbage as Dry and Wet separately at their homes, as user charges these charges may not be applicable to the households who are living in the Notified Slum Areas.

(Rc.F1-104181/2020)

33/143- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ & ఎలక్షన్ వార్డులలో, మలేరియా డివిజన్లు, నైట్ శానిటేషన్ డివిజన్లు లిట్టర్ ఫ్రీ జోన్ మరియు జక్కంపూడి కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణకు 2020-2021 సంవత్సరమునకు కన్సర్వేన్సీ ఆర్టికల్స్ అవసరమున్నది. సదరు కన్సర్వేన్సీ ఆర్టికల్స్ కొనుగోలు చేయుటకు గాను, ముగ్గురు ట్రేడర్స్ 1.మెస్సర్స్ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్ - పాలకొల్లు, 2.మెస్సర్ జి.కె.హార్డు వేర్స్ - విజయవాడ మరియు 3. మెస్సర్స్ సమృద్ధి ఏజన్సీ - గుంటూరు వారి వద్ద నుండి కొటేషన్స్ తీసుకొనడమైనది.

సదరు పై ఫరముల వారు సమర్పించిన కొటేషన్స్ ఆధారంగా, వాటి నుండి తక్కువ ధర నమోదు చేసిన వస్తువులను పరిగణనలోనికి తీసుకొని కంపారిటివ్ స్టేట్ మెంటు తయారు చేయగా అంచనా విలువ రూ.**1,94,18,493.84** పై అన్ని పన్నులతో కలుపుకొని వచ్చి యున్నది. సదరు కంపారిటివ్ స్టేట్ మెంట్ పరిశీలనార్ధము వుంచడమైనది.

| విజయవాడ నగరపాలక సంస్థ - పి.హెచ్.సెక్షను<br>2020-21 సం.నకు అవసరమగు P.H.ఆర్టికల్స్ వివరాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వరుస నెం. | ఐటం | కావలసిన మొత్తము | మెస్సర్స్ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్ వారి కొటేషన్ రూ.లు | మెస్సర్స్ జి.కె. హార్డు వేర్ వారి కొటేషన్ రూ.లు | మెస్సర్ సమృద్ధి ఎజన్సీస్ వారి కొటేషన్ రూ.లు | 3 కొటేషన్లలో తక్కువ ధర నమోదు చేసిన దాని ప్రకారం తయారు చేసిన అంచనా రూ.లు |
| 1 | కొబ్బరి ఈనెల చీపుళ్లు (కిలోలలో) | 79,200 Kgs | 40 | 45 | 50 | 40 |
| 2 | బాణాకర్రలు | 11,880 Nos | 47 | 52 | 54 | 47 |
| 3 | పలుగులు (Tata Company) | 128 Nos | 900 | 915 | 905 | 900 |
| 4 | చేతి పారలు (కర్రతో కలిపి) | 256 Nos | 240 | 250 | 245 | 240 |
| 5 | పెద్ద కాలవపారలు | 1920 Nos | 145 | 150 | 145 | 145 |
| 6 | చిన్న కాలవ పారలు | 1920 Nos | 110 | 110 | 110 | 110 |
| 7 | ఒంటి పన్ను దంతులు | 384 Nos | 45 | 55 | 60 | 45 |
| 8 | నాలుగు పళ్ళ దంతులు | 1280 Nos | 140 | 160 | 155 | 140 |
| 9 | ఇనుపరేకులు | 11,880 Nos | 45 | 50 | 55 | 45 |
| 10 | కొడవళ్లు | 768 Nos | 75 | 85 | 90 | 75 |
| 11 | గొడ్డళ్లు | 256 Nos | 225 | 250 | 245 | 225 |
| 12 | మట్కా కత్తులు | 768 Nos | 250 | 250 | 250 | 250 |
| 13 | అల్యూమినియం గిన్నెలు ( 1 కేజీ బరువున్నవి) | 3200 Nos | 340 | 370 | 380 | 340 |
| 14 | నువాన్ (లీటర్లలో) | 120 Ltrs | 850 | 880 | 910 | 850 |
| 15 | సెంటెడ్ ఫినాయిలు (లీటర్లలో) | 1200 Ltrs | 45 | 55 | 50 | 45 |
| 16 | బ్లాక్ ఫినాయిలు (లీటర్లలో) | 120 Ltrs | 60 | 70 | 75 | 60 |
| 17 | యాసిడ్ (టాయిలెట్స్ క్లీన్ చేయుటకు) | 240 Ltrs | 75 | 85 | 95 | 75 |
| 18 | బ్లీచింగ్ పౌడరు (25 కేజీల బస్తాలు) | 1536 Nos ( 25Kg Bags) | 1050 | 1100 | 1110 | 1050 |
| 19 | రాతి సున్నము (50 కేజీల బస్తాలు) | 7680 Nos ( 50Kg Bags) | 200 | 230 | 220 | 200 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 20 | హ్యాండ్ గ్లౌజులు (జతలలో) | 51,036 Nos | 56 | 63 | 59 | 56 |
| 21 | మౌత్ మాస్కులు | 51,036 Nos | 16 | 20 | 19 | 16 |
| 22 | గంబూట్లు (జతలలో) | 300 Pairs | 600 | 620 | 630 | 600 |
| 23 | రబ్బర్ గ్లౌజులు (జతలలో) | 300 Paris | 80 | 95 | 90 | 80 |
| 24 | రేడియం కలర్ రిఫ్లెక్టివ్ జాకెట్స్(VMC లోగో తో) | 8506 Nos | 180 | 205 | 215 | 180 |
| 25 | తాటాకు చాపలు | 720 Nos | 350 | 365 | 360 | 350 |
| 26 | పి.పి.వోవెన్ సాక్ HDPE బ్యాగ్స్ (పసుపు,ఎరుపు మరియు నీలం రంగువి) | 90,432 Nos | 24 | 33 | 34 | 24 |
| 27 | HDPE టార్పాలిన్స్ (Size: 12×15) ,250 GSM Quality | 240 Nos | 550 | 570 | 595 | 550 |

కావున 2020-2021 సంవత్సరమునకు అవసరమైన కన్సర్వేన్సీ సామాన్లను e-ప్రొక్యూర్ మెంటు టెండరు ఆంధ్ర ప్రదేశ్ వెబ్ సైట్ ద్వారా పిలుచుటకు మరియు అందులకు అవసరమగు వ్యయం రూ.**1,94,18,493.84** పై. కూడా మంజూరు నిమిత్తము పరిపాలన అనుమతి కొరకు మరియు సదరు మొత్తము వ్యయము 2020-2021 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు కన్సర్వేన్సీ ఆర్టికల్స్ కొనుగోలు చేయుటకు చూపబడిన పద్దు క్రింద నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిలు వారిని కోరుచూ వ్రాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(F1-103808/2020)

34/144- బందరు రోడ్డులో గల నగరపాలక సంస్థ అతిధి గృహమును గౌరవనీయులైన చీఫ్ జస్టిస్, హై కోర్ట్, ఆంధ్రప్రదేశ్ వారి నివాస సముదాయమునకు అనువుగా ఉండునని గుర్తించి గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారి మెమో నెం.2975624/ ACCOM-C3/A2/2019, dt.22-10-2019 ద్వారా కమీషనర్, CRDA వారికి ఆధునీకరణ చేయుటకు అప్పగించవలసినదిగా కమీషనర్, నగరపాలక సంస్థ వారిని ఆదేశించియున్నారు మరియు ఆధునీకరణ పూర్తి అయిన తరువాత రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ హై కోర్ట్, ఆంధ్రప్రదేశ్ వారికి అప్పగించినచో గౌరవ చీఫ్ జస్టిస్, హై కోర్ట్ వారు నివసించుటకు వీలు కల్పించుదురని తెలిపిన పిదప CRDA వారికి అప్పగించడమైనది.

అందువలన నగరపాలక సంస్థ అతిధి గృహమును బృందావన కాలనీ లోని శిధిలావస్థలో ఉన్నటువంటి మునిసిపల్ క్వార్టర్స్ నందు నిర్మించుటకు ప్రతిపాదించియున్నారు. G+1 అంతస్తు భవనము నిర్మించుటకు అంచనాలు తయారు చేయగా రూ.198 లక్షలు వచ్చియున్నది. ఈ అంచనాలను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.EE-3/104512/2020)

35/145- Vijayawada Municipal Corporation proposes to take up renovation and upgradation of Swimming pool in Gurunnanak Colony in Circle-III area in order to improve to Higher Standards and to encourage the public to utilize all the facilities which improve the health.

Accordingly, line estimates & concept are prepared in consultation with relevant experts. The estimates worked out to 1.48 Crores with the priority components as detailed here under:

Further, the Government has accorded Adminstrative sanction of amounts of Rs.50.00 Lakhs vide G.O.Rt.No.03, dt.01-02-2020 under Head of Account 2217-05-191-11-07-310-319 (Assitance to VMC for Infrastructure Development).

1. **The details of the components propsed under the sanctioned 50.00 lakhs are:**
    - Face lifting of Swimming pool
    - Landscaping work
    - Electrical and pump room
    - Sanitary fixtures and plumbing works
    - Electro mechanical works

2. **The details of the components proposed for which sanction is to be obtained for Rs.98.00 lakhs.**
    - Paved pathways and steel truss roof structure
    - Execution of Civil works – PCC, brick work, granite coping
    - Renovation of peacock fountain and other items.
    - Providing painting etc.,

Hence, the above subject is placed before council for sanction of **Rs.98.00 lakhs** in addition to already sanctioned amount of Rs.50.00 lakhs to VMC and to meet the above funds from VMC General Funds.
(Rc.CE-103725/2020)-2

36/146- Vijayawada Municipal Corporation propose to take **up redevelopment of IGMC Stadium in Circle-III** in order to improve and upgrade existing sports infrastructure to Higher Standards and to encourage younger generation to utilize all the facilities apart from the existing users of stadium.

Accordingly, line estimates & concept are prepared in consultation with relevant experts. The estimates worked out to Rs.4.00 Crores with the priority components as detailed here under.

Further, the Government has accorded Administrative sanction for amounts of Rs.200.00 Lakhs vide G.O.Rt.No.03, Dt.01-02-2020 under Head of Account 2217-05-191-11-07-310-319 (Assistance to VMC for Infrastructure Development).

1. **The details of the components proposed under the sanctioned 2.00 crores are:**
   - ➢ Renovation/Refurbishment of Tennis courts
   - ➢ Development of Roller skating ring with spectator seating
   - ➢ Development of football court
   - ➢ Development of volley ball courts
   - ➢ Development of open gym (male and female) with equipments
   - ➢ Development of signage/information boards for entire stadium
   - ➢ Development of kabaddi courts (mat and soil court) etc.,
2. **The details of the components proposed for which sanction is to be obtained for 2.00 crores.**
   - ➢ Sports Hostel Block with parking, electrification and plumbing works,
   - ➢ Development of site drain and landscaping
   - ➢ Development of spectator seating and players changing rooms
   - ➢ Augmentation of lighting for all courts.
   - ➢ Development of entrance gate ways and parking lots.

Hence, the above subject is placed before council for sanction of Rs.2.00Crores in addition to already sanctioned amount of Rs.2.00Cr to VMC and to meet the above funds from VMC General Funds in order to complete the work in full shape.
(Rc.CE-103725/2020)-1

37/147- విజయవాడ నగరపాలక సంస్థలో చేపట్టబడుచున్న పనులను మరియు వివిధ రకములైన ప్రాజెక్ట్స్ పర్యవేక్షించుటకు గాను M/s. KPMG సంస్థ వారిని 3 నెలల కాల పరిమితికి అనగా ది:14-08-2019 నుండి 14-11-2019 వరకు స్థాయీ సంఘము వారి SCR నెం.12, ది:08-08-2019 ఆమోదము ప్రకారము పనిని అప్పగించడమైనది.

తదుపరి M/s.KPMG వారి విన్నపము మీద లేఖ నెం.ఆర్.సి.సి.ఇ-125525/2019, ది:26-11-2019 ద్వారా వారి కాలపరిమితిని మరియొక్క 3 నెలలు అనగా ది:15-11-2019 నుండి 14-02-2020 వరకు స్థాయీ సంఘము వారి SCR No.68, ది:21-12-2019 ఆమోదమును అనుసరించి పొడిగించడమైనది.

స్థాయీ సంఘము వారు పొడిగించిన 3 నెలల కాల పరిమితి ది:14-02-2020 కు ముగియనున్నది. ప్రస్తుతము నగరపాలక సంస్థలో వివిధ రకములైన అభివృద్ధి పనులు, పార్కుల సుందరీకరణ, స్టేడియంల ఆధునీకరణ, స్విమ్మింగ్ పూల్ ఆధునీకరణ మరియు పట్టణ ప్రణాళికకు సంబంధించిన పనులు ఆర్.ఎఫ్.పి మరియు EOI పిలుచుటకు వివిధ

రకములైన సాంకేతికపరములైన అంశములు స్టడీ చేసి నోటిపై చేయుటకు ప్రస్తుతము ఇంజినీరింగు శాఖలో ప్రావీణ్యత లేకపోవడము మరియు అభివృద్ధి పనులు టెండర్లు పిలుచు పనిలో ఒత్తిడి ఎక్కువ అయినందున PMU ను నడిపించుటకు ప్రావీణ్యత కలిగిన కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియొక సంవత్సరము పాటు అవసరమగును.

కనుక ప్రస్తుత కాలపరిమితి ముగిసిన తేదీ నుండి 31 మార్చి 2021 వరకు కన్సల్టెంటులను ఆర్.ఎఫ్.పి ద్వారా ఎంపిక చేసుకొనుటకు పేపరు నోటీఫికేషను ఇచ్చుటకు అనుమతి నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.సి.ఇ-125525/2019)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి: | టు: |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ. | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టర్, |
| విజయవాడ. | కృష్ణా. |

తేది. 12-02-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.12-02-2020 బుధవారం ఉదయం 11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.12-02-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన**

**కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/111 | రికార్డు చేయడమైనది. |
| 2/112 | ర్యాటిఫై చేయడమైనది. |
| 3/113 | ఆమోదించడమైనది. |
| 4/114 | ఆమోదించడమైనది. |
| 5/115 | ఆమోదించుచూ ఎటువంటి చెత్త (లిట్టర్) కనిపించినచో కాంట్రాక్టర్ వద్ద అపరాధ రుసుమును వసూలు చేయవలసినదిగా ఆమోదించడమైనది. |
| 6/116 | ఆమోదించడమైనది. |
| 7/117 | ఆమోదించడమైనది. |
| 8/118 | తిరస్కరించడమైనది. |
| 9/119 | వాంబే కాలనీ నందు ఎక్సెల్ ప్లాంటు స్థలములో కొత్తగా కె.వి. సబ్-స్టేషన్ కు స్థలము కేటాయించుట కొరకు ప్రభుత్వమునకు పంపవలసినదిగా ఆమోదించడమైనది. |
| 10/120 | ఆమోదించడమైనది. |
| 11/121 | ఆమోదించడమైనది. |
| 12/122 | ఆమోదించడమైనది. |
| 13/123 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14/124 | ఆమోదించడమైనది. |
| 15/125 | ఆమోదించడమైనది. |
| 16/126 | ఆమోదించడమైనది. |
| 17/127 | ఆమోదించడమైనది. |
| 18/128 | ఆమోదించడమైనది. |
| 19/129 | ఆమోదించడమైనది. |
| 20/130 | ఆమోదించడమైనది. |
| 21/131 | ఆమోదించడమైనది. |
| 22/132 | ఆమోదించడమైనది. |
| 23/133 | ఆమోదించడమైనది. |
| 24/134 | ఆమోదించడమైనది. |
| 25/135 | ఆమోదించడమైనది. |
| 26/136 | ఆమోదించడమైనది. |
| 27/137 | ర్యాటిఫై చేయడమైనది |
| 28/138 | ఆమోదించడమైనది. |
| 29/139 | ఆమోదించడమైనది. |
| 30/140 | ఆమోదించడమైనది. |
| 31/141 | అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు మరియు రూల్స్ కు అనుగుణంగా చర్యలు తీసుకొనవలసినదిగా ఆమోదించడమైనది. |
| 32/142 | ఆమోదించడమైనది. |
| 33/143 | ఆమోదించడమైనది. |
| 34/144 | ఆమోదించడమైనది. |
| 35/145 | ఆమోదించడమైనది. |
| 36/146 | ఆమోదించడమైనది. |
| 37/147 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,

ప్రత్యేక అధికారి,

నగరపాలక సంస్థ, విజయవాడ

మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.